

## పంటలు ఎండుతున్నాయ్.. సాగునీరివ్వండి

వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 10 మార్చి, 2025 | పేజీలు : 06




## ఎస్‌సి, ఎస్‌టి, బిసిల ఐక్యత ద్వారానే పోరాటం

**ప్రజాపక్షం / ములుగు ప్రతినిధి :** ములుగు జిల్లా కేంద్రం రిటైర్డ్ ఉద్యోగుల భవన్ లో సామాజిక న్యాయ వేదిక నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పొరిక శ్యామల్ నాయక్ జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో జరిగినది. ముఖ్య అతిధులు గా న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యేషబోయిన సాంబయ్య యాదవ్ పాల్గొని మాట్లాడుతు ఎస్సీ ఎస్టీ బీసీ ల ఐక్యత ద్వారానే బహుజన రాజ్యం వస్తుందని అన్నారు. బీసీ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాడపు దేవేందర్ కుమ్మరి రఘు ముదిరాజ్ , పద్మశాలి సంఘం కందకట్ల సారయ్య, మున్నూరు కాపు రాణా ప్రతాప్, పేరుక సంఘం వక్కల నర్సయ్య పెట్టెం మల్లికార్జున్ యాదవ సంఘం మర్రి గట్టయ్య సింగర బోయిన సమ్మయ్య యాదవ్ ఏల్పుల బుచ్చన్న యాదవ్. ముస్లిం నాయకులు ఎండీ యాసిన్ .లంబాడీ సంఘం బాలాజీ నాయక్, మాదిగ సంఘం నుండి దూడపాక రాజేందర్, వడ్డెర సంఘం నుండి గండి కోట వెంకట్ కుమార్ తదితర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణలక్ష్మి

**ప్రజాపక్షం / జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి / రేగొండ** అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు.అదివారం భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ,గోరికొత్తపల్లి మండలాల్లో రూ.20.20 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.అదే విధంగా మండలంలోని వివిధ గ్రామాల చెందిన 30 మందికి ముభారక్,కళ్యాణలక్ష్మి శాధీముభారక్ 30,03,480 విలువైన చెక్కులను లబ్ధి దారులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..అన్ని గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా సిఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందన్నారు.అంతేకాక ఆ బస్సుల కు మహిళలను ఓనర్లు చేయడం ప్రజాప్రభుత్వం చేపట్టిన విజయమని అన్నారు. ప్రతి మహిళ ఆర్ధికంగా ఎదగాలని లక్ష్యంతో రేవంత్ రెడ్ద ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

కల్యాణ లక్ష్మి , షాదీముభారక్ పథకాలు వరంలాంటి వని ఎమ్మెల్యే కొనియడారు.రామన్నగూడెం తం డా నుండి బుద్దారం బిటి రోడ్డు, తిరుమ లగిరి నుండి జగ్గయ్యపటేవరకు బిటి రోడ్డు శుంకుస్థాపన చేశారు. దమ్మన్నపేట జిపి నూతన గ్రామ పంచాయితీ ప్రారంభం చేశారు. అదే గ్రామంలో సిసి రోడ్డు, కనిపర్తి,నాగుర్లపల్లి,రేపపాక, పొనగడ్ల,గూడెపల్లి బాగిర్తిపేట,కోత్తపల్లి గోరిలో రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. రేపాక నుండి జగ్గయ్యపల్లి వరకు బిటి, పోచంపల్లి దుంపిల్లపల్లి బిటి,మడ్తపల్లి నుండి పొనగండ్ల వరకు బిటి,బాగిర్తిపేటరేగొండ వరకు నూతన బిటి రోడ్లకు శంకు స్థాపన చేశారు. సుల్తాన్‌పూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి ప్రహరిగోడ పనులకు శంకు స్థాపన చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, ఎన్ఎస్ ఆర్ సంస్థలచైర్మన్ నాయినేని సంపత్ రావు,పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, జిల్లా నాయకులు పున్నం రవి, మోడెం ఉమేష్ గౌడ్,పట్టెం శంకర్,నిమ్మల విజేందర్ ఉన్నారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం / ములుగు ప్రతినిధి :** ములుగు జిల్లా కేంద్రం లో పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క జిల్లా ఎస్పీ డా. శబరీష్. పి ఐపీఎస్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో పోలీస్ అధికారులతో సమావేశాలు నిర్వహించేందుకుగాను కాన్ఫరెన్స్ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అలాగే జిల్లాలో నేషనల్ హైవే ఉన్నందున రోడ్డు ప్రమాదాలు తగ్గేందుకు కృషి చేయాలని, యువత మత్తు మాదకద్రవ్యాల బారిన పడకుండా గంజాయి సరఫరా జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, మహిళలపై జరిగే నేరాలలో నేరస్థులతో కఠినంగా వ్యవహరించాలని అన్నారు, జిల్లాలో రోడ్డు భద్రత, మత్తు మాదక ద్రవ్యాల పై ప్రజలలో అవగాహన కలిగించేలా జిల్లా పోలీస్ యంత్రాంగం చేస్తున్న కృషిని అభినందించారు. అలాగే ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్. పి ఐపిఎస్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో మహిళలపై జరిగే నేరాలను నివారించడంలో ములుగు జిల్లా పోలీస్ ముందుందని అన్నారు. అలాగే రోడ్డు భద్రత పై ప్రజలలో అవగాహన కలిగించే విధంగా వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు. మత్తు మాదక ద్రవ్యాల పై ప్రజలలో అవగాహన కలిగించే విధంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలియజేశారు. జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసు నినాదాన్ని అనుసరిస్తూనే నేరస్తులతో మాత్రం కఠినంగా వ్యవహరిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ, అడిషనల్ ఎస్పీ సదానందం, ములుగు డి.ఎస్.పి రవీందర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ములుగు జిల్లా సిఐ లు, ఆర్ ఐ లు, ఎస్ఐ లు, ఆర్ ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫారెస్టు బీట్ ఆఫీసర్ అవినీతిపై ఫిర్యాదు

ఉన్నతాధికారుల విచారణ



వివరాలు మెయిన్‌లో...

## వరంగల్‌జిల్లాతో ఆరేళ్ల అనుబంధం!

పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



వివరాలు మెయిన్‌లో...

## బిఆర్ఎస్ ఆవిర్భావ సభ ఏర్పాట్లు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఏప్రిల్ 27న జరిగే బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యల పట్ల పోరాటానికి సిద్దంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. కార్యకర్తలు ప్రజల సమస్యల మీద పోరాటం చేస్తేనే భవిష్యత్తులో లీడర్‌గా మంచి అవకాకాశాలు వస్తాయన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/ఖానాపూర్:** ఖానాపురం, మనుబోతుల గడ్డ గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు కీ.శే ఎద్దు రాములు పెద్ద కుమారుడు ఎద్దు చితేష్ యాదవ్ వివాహా మహోత్సవానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎనుగుల రాకేష్ రెడ్డి హాజరై నూతన దంపతులు కృష్ణలేఖ చితేష్ యాదవ్‌లను ఆశీర్వదించారు. మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు, ఏఎంసి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ వల్లెపు సోమయ్య, వల్లెపు శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి పూలు నాయక్, తేజావత్ బాలు, ఆబోతు అశోక్, ఏషబోయిన పురుషోత్తం, భూషబోయిన రాజు, ఆబోతు రాజు, దబెటి ఉపేందర్, బొల్లు మురళి, తొట్ల వెంకన్న, గొంది నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):** మండలంలో చేయూత ఫౌండేషన్ కార్యాలయంలో వేసవిలో ప్రజలకు ఇబ్బంది పడకుండా చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెంకటాపురం పోలీస్ ఏఎస్ఐ అక్బర్ భాష సహకారంతో సిఐ బండారి కుమార్, ఎస్ఐ కొప్పుల తిరుపతి రావుల చేతుల మీదుగా చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ బండారు కుమార్ మాట్లాడుతూ వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. చలివేంద్ర ఏర్పాటుకు సహకరించిన ఏఎస్ఐ అక్బర్ బాషాకు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు చిడెం సాయి, ప్రకాష్, పంజా శశికుమార్, ఏఎస్ఐ అక్బర్ పాషా, బాలసాని ఆశ్వపతి, అన్వర్, సలీం, ఖలీల్, పల్నాటి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సు కోసమే 'జవాన్ కిసాన్' పార్టీ



**ప్రజాపక్షం/హనుమకొండ :** ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా భారతీయ జవాన్ కిసాన్ పార్టీ ఆవిర్భవించిందని ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఆదివారం హనుమకొండ జిల్లా భారతీయ జవాన్ కిసాన్ పార్టీ ఆధ్వర్యంలో హనుమకొండలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ప్రజాసేవ కోసం పార్టీ ముఖ్య ఉద్దేశం అని, పార్టీ విధివిధానాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ జవాన్ కిసాన్ పార్టీ నేషనల్ కోఆర్డినేటర్ సుదర్శన్ మోహన్ రావు మాట్లాడుతూ దేశంలో జవాన్లు ఎంతోమంది దేశ రక్షణ కోసం ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, అందరూ జవానులు కలిసి రిటైర్డ్ జవానులు తమ పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. పార్టీ ముఖ్య ఉద్దేశం ఉచిత విద్య, ఉచిత వైద్యం ,యువకులకు ఉపాధి కల్పన, ప్రైవేటు ఎంప్లాయిస్ వాళ్లకు జీవనోపాధి కల్పించడం ఈ పార్టీ ముఖ్య ఉద్దేశం అన్నారు. అలాగే ఈ పార్టీ తరపున అన్ని రాష్ట్రాలలో కమిటీలు ఏర్పడడం జరిగిందని,ఎమ్మెల్యే స్థానాల్లో, పార్లమెంటు స్థానాల్లో భారతీయ జవాన్ కిసాన్ పార్టీ తరపున పోటీ చేసి గెలిచి పార్లమెంటులో, అసెంబ్లీలో మన హక్కులను సాధించుకోవడం జరుగుతుందని చెప్పారు.ఉద్యోగులు, సైనికులకు, వారి కుటుంబాలకు గత ప్రభుత్వాలు అన్యాయం చేశాయని, వారి కుటుంబాలకు ఆస్తులకు అండగా రక్షణగా ఉంటామని భారతీయ జవాన్ కిషన్ పార్టీ ద్వారా హామీ ఇస్తున్నామని అన్నారు. అలాగే జిల్లా భారతీయ జవాన్ కిసాన్ పార్టీ అధ్యక్షులు సురేంద్రనాథ్ పాల్గొని మాట్లాడుతూ ప్రైవేట్ కార్మికులకు, ప్రవేట్ విద్యాసంస్థలను, ప్రవేట్ హాస్పిటలను,ప్రభుత్వ పరం చేసుకొని అందరికీ సమాన విద్య, వైద్య అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్వరరావు, రాజు, నారాయణరెడ్డి, కొమురయ్య ,బిక్షపతి, రాజేశ్వరరావు ,పద్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల సాధన కోసం మహిళలు ఉద్యమించాలి



**ప్రజాపక్షం/మహబూబాబాద్‌ప్రతినిధి:** మహిళలు తమ హక్కుల సాధనకై ఉద్యమించాలని ఐద్వా పట్టణ కార్యదర్శి శాగంటి భాగ్యమ్మ పిలుపునిచ్చారు. మహబూబాబాద్30వవార్డులోని గుండ్లకుంట కాలనీలో ఐద్వా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సిపిఎం శాఖ కార్యదర్శి మీసాల స్వరూప అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భాగ్యమ్మ మాట్లాడుతూ దేశంలో మహిళల పరిరక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నప్పటికీ మహిలకు రక్షణ కరువైందని, రోజురోజుకూ హత్యాచారాలు ఇంకా జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్న మణిపూర్‌లో మహిళలపై జరిగిన హింసాకాండనే దీనికి ఉదాహరణ అన్నారు.స్వాతంత్ర్యం వచ్చి 78ఏళ్ళు కావస్తున్నా మహిళల రక్షణలో ప్రభుత్వాలు విఫలమవుతూనే ఉన్నాయన్నారు. రాబోయేరోజుల్లో మహిళల రక్షణకోసం ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు.అనంతరం తలారి శైలజ, సరిత, ఎల్లమ్మను ఘనంగా సన్మానించి కేక్ కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో కందిపాటిసైదమ్మ,దుడ్డెల సుజాత, దాసరిలలిత, బొల్లంపల్లిసువర్ణ, గౌతమి, కాంపాటిలక్ష్మి ,చీపిరి స్వప్న, ఎస్‌కె.ఆఫ్రిన్,లావణ్య, మౌనిక,చిన్న మౌనిక, రాణి,కాంపాటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మదన్‌కుమార్ మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు



**ప్రజాపక్షం/నర్సంపేట:** మదన్ కుమార్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, బబ్బి కుటుంబాన్ని ఆదుకుంటామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు కొంకీస మదన్ కుమార్ (బబ్బి) గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. తొలుత మదన్ కుమార్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మదన్ కుమార్ కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని మదన్ కుమార్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతి, సంప్రదాయంలో యోగా ఒక భాగం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** భారతీయ సంస్కృతి సాంప్రదాయంలో యోగా ఒక భాగం అని తెలంగాణ యోగా టీచర్స్ కోఆర్డినేటర్ కమిటీ పి.రవి అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ పద్మాక్షి దేవాలయంలో ప్రముఖ యోగ గురువు పోశాల శ్రీనివాస్ అధ్యక్షతన 6 జిల్లాల యోగా టీచర్స్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ యోగా టీచర్స్ కోఆర్డినేటర్ కమిటీ పి. రవి కిషోర్ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ భవిష్యత్తులో యోగా టీచర్ల కార్యాచరణ, వారి సమస్యలపై తీసుకోవాల్సినటువంటి సూచనలు చర్చించడం జరిగింది. రాబోయే జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రధాని మోడీ గారి తో భాగ్యనగరంలో విశేషమైన ప్రోగ్రాం ఏర్పాటు చేయబోతున్నామని దానికి అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని ఈ సమావేశంలో తెలియజేశారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, సమాజంలోని చాలామంది ప్రజలు మానసికంగా శారీరకంగా అనారోగ్యానికి గురి అవుతున్నారని యోగ టీచర్ల మీరు శక్తి వంచన లేకుండా మీమీ క్షేత్రాలలో విశేషమైన సేవలు అందించాలని యోగా టీచర్లకి తెలంగాణ ప్రెసిడెంట్ రవి కిషోర్ తెలియజేశారు. తెలంగాణ యోగ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ రవికుమార్, టి వినోద్, 6 ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు యోగి రాంబాబు, గౌరవ అధ్యక్షులు ప్రభు, ట్రెజరర్ మానస , శివకృష్ణ , ప్రేమలత, స్పందన పాల్గొన్నారు.

## ఎల్లాపూర్‌లో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :**గురు బ్రహ్మ గురువిష్ణు గురు దేవో మహేశ్వరః గురుసాక్షాత్ పర బ్రహ్మ : తస్మై శ్రీ గురు వే నమః.. మన దైర్యం గురువు మన దైవం గురువు మనవిజ్ఞానం గురువు సమగ్ర గ్రంథం గురువు ఉపాధ్యాయులు మనకు బోధించ డమే కాదు ఏది మంచి మార్గము ఏది చెడు మార్గము అనే విషయమునిచెప్పి సమాజంలో మంచి వ్యక్తులుగా మార్చడానికి ప్రయత్నిస్తా రనీ అనేక మంది విద్యార్థులకు ఆదర్శ ప్రాయంగా నిలుస్తారనీ, దేశ భవిష్యత్ తరగతిగది లోనే రూపు దిద్దు కుంటుది అనేది అక్షర సత్యం అంటూ ఉపాధాయని,ఉపాధ్యాయులు చెప్పేవారని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. వివరాల్లోకి వెళితే సిల్వర్ జూబ్లి సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్‌లోని ఎల్లా పూర్ గ్రామంలోని జడ్‌పిహెచ్ స్ పాఠశాల ఆవరణలో 1999–2000 బ్యాచ్‌కు చెందిన పదవతరగతి విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించారు. ఉపాధ్యాయురాలు పుష్పాదేవీ గద్రే మొదటగా జ్యోతి ప్రజ్వలన చేశారు. నాడు చదువు చెప్పినటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతోకలసి విద్యార్థినీ విద్యార్థులు కేక్ కట్ చేశారు. అనంతరం ఉపాధ్యాయురాలు రూపా దేవి గద్రే , వల్లాల సదానందం,బుచ్చిరాములు రేణికుంట్ల, వడ్లూరి సుధీర్, ప్రజాపక్షం రిపోర్టర్,ఉపాధ్యాయులు ఎర్ర కుమారస్వామిలను సన్మానించారు. అనంతరం ఉపాధాయులతోపాటు విద్యార్థిని, విద్యార్థులు పాఠశాలలో తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటు డిజె సౌండ్ సాంగ్స్,ఆటపాటలతో అందురూ అనందంతో నృత్యాలు చేస్తూ సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు,స్కావెంజర్ ఎర్ర ఐలయ్య, ఎర్ర కమలమ్మ పాల్గొన్నారు.

## సిఎం సభకు తరలిరండి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గానికి సీఎం రేవంత్‌రెడ్డి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన అనంతరం భారీ బహిరంగ సభ జరగనున్నది. గ్రామాలలో సన్నాహక సమావేశం నిర్వహించి సభను విజయవంతం చేయాలని మండల పార్టి అధ్యక్షులు నూకల ఐలయ్య అన్నారు. ఆదివారం గ్రామ పార్టి యువత, మహిళ, సోషల్ మీడియా కమిటీలను వేశారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుజ్జారి రాజు, అన్నబోయిన బిక్షపతి, నాయకులు అశోక్, ప్రభాకర్, శ్రీనివాస్, సుధాకర్, మోహన్‌రావు, వెంకటస్వామి పాల్గొన్నారు. అనంతరం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా గొట్టిముక్కల కిరణ్‌రావుని ఎన్నుకోవడం జరిగింది.

## విప్లవోద్యమాల ద్వారానే భారత ప్రజలకు విముక్తి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి విప్లవోద్యమమే సరైన మార్గమని సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్(ప్రజాపంథా)నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు తెలిపారు. ఆదివారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి అమరుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 9వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అడ్డూరు రాజు మాట్లాడుతూ భారత విప్లవోద్యమంలో తలెత్తిన అతివాద, మితవాద రాజకీయాలను వ్యతిరేకిస్తూ ప్రజలందరినీ ప్రజాపంథా మార్గంలో నడిపించిన మహోన్నత విప్లవద్యమ అగ్ర నాయకులు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అని తెలిపారు. 53 ఏళ్ల అజ్ఞాత జీవితంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలోని గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో బలమైన విప్లవోద్యమాన్ని నిర్మించారని గుర్తు చేశారు. ఏజెన్సీ ఆదివాసి గిరిజన దళిత పేద వర్గాలకు లక్షలాది ఎకరాల పోడు భూములు పంచడంలో క్రియాశీలక పాత్ర పోషించాడని గుర్తు చేశారు. దేశంలోని పాలకవర్గాలు ప్రజల సంక్షేమాన్ని విస్మరించారని, ప్రజల అవసరాలు, సమస్యలు తీర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. బిజెపి ప్రభుత్వ మతోన్మాద నిరంకుశ ఫాసిస్టు విధానాలను ప్రజలంతా సంఘటితంగా ప్రతిఘటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు కత్తుల కొమురయ్య, జవహర్‌లాల్, రాజకుమార్, మనోహరచారి, లక్ష్మి , యాకయ్య, వెంకన్న, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికంగా, సామాజికంగా మహిళలు ముందడుగు



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** దామెర మండలం ఒగ్లాపూర్‌లోని డిస్నీల్యాండ్‌ఈటెక్నో ఉన్నత పాఠశాలలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో కరస్పాండెంట్ బాలుగు శోభారాణి మాట్లాడుతూ.. పూర్వ కాలంలో మహిళలు ఇంటి గడప దాటి బయటకు వచ్చే వారు కాదని, చదువులో వెనుకబడి ఉండేవారని ప్రస్తుత తరుణంలో స్త్రీలు బాగా చదువుకొని విద్య, వైద్య, వైమానిక, రక్షణ, శాస్త్ర, సాంకేతిక, క్రీడా రంగాలతో పాటు అనేక రంగాల్లో ముందున్నారని, రాణిరుద్రమ దేవి పోరాడిన నేలపై మనం జన్మించడం మన అదృష్టమని, నేటి బాలికలు ధైర్యంగా ఆత్మ స్థైర్యంతో అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనగా విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు అలకరించాయి. పాఠశాల ముఖ్య సలహాదారులుదయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మి నివాసం, డైరెక్టర్లు దయ్యాల రాకేష్‌భాను, దయ్యాల దినేష్ చందర్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** మహిళలు ఆర్థికంగా ఎదిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని మహిళా మండల అధ్యక్షురాలు జోరుక పూల అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో అధికారికంగా నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో మండల మహిళా అధ్యక్షురాలు జోర్క పూల పాల్గొని మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ప్రభుత్వం మహిళల కోసం విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకొని మహిళా సంఘం సభ్యురాలుగా ఉండి ఏదైనా ప్రమాదంలో చనిపోతే వారికి పది లక్షల ఇన్సూరెన్స్ బీమా అందిస్తుందని అన్నారు. మహిళలు వంటగదికే పరిమితం కాకుండా రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. ముఖ్య అతిథులు హనుమకొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ, మండల మహిళా అధ్యక్షురాలు స్వాతి, పల్లెపు అనూష, జొన్న రవీందర్, ఆరెల్లి వెంకటస్వామి, తాళ్ల మధు, వేల్పుల సంపత్, వీసం సురేందర్ రెడ్డి, మేకల రవీందర్, వల్లాల గంగాధర్ తది తరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** మండుటెండలో స్వయం కృషి తో కష్టపడి పనిచేస్తూ వారి కుటుంబాన్ని పోషిస్తున్న మహిళా కార్మికులు, చిరు వ్యాపారస్తులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర ఏషియన్ పెయింట్స్ వారి సహకారంతో 50 కాపర్ వాటర్ బాటిల్స్ ను యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తోట పవన్ పంపిణీ చేసి తన ఉదారతను చాటారు. ఈ సందర్భంగా తోట పవన్ మాట్లాడుతూ బతుకు బండిని నడపడానికి రెక్కలు ముక్కలు చేసుకొని కష్టం చేస్తున్న ప్రతి ఒక్క మహిళ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. వయసుతో సంబంధం లేకుండా కు టుంబ పోషణ కోసం పోరాడుతున్న ప్రతి ఒక్క స్త్రీ ఒక మహా శక్తి అని అన్నారు. యువజన నా యకులు సంజయ్ పటే ల్, అంకిత్, సాత్విక్, హర్షవర్ధన్ , తిరుపతి తదితరులు పాల్గొన్నారు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని మినీ స్టేడియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ 303 వరంగల్ ఎలక్ట్ గవర్నర్, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని వివిధ రంగాలలో గుర్తింపు పొందిన ఉత్తమ మహిళామణులకు సన్మానం చేశారు. చిన్నతనం నుండి ఎంతో కష్టపడి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తూ, మహిళలను చైతన్య పరుస్తూ అంగన్ వాడి రాష్ట్ర అధ్యక్షురాలుగా ఉన్నటువంటి నల్ల భారతి, చిన్నప్పటి నుండే పాలు పెరుగు అమ్ముతు గ్రామీణ ప్రాంతంలో నుండి ఎంతో కష్టపడి రాజకీయ రంగంలో రాణిస్తూ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా ఉన్నటువంటి కర్నాటి పార్వతమ్మ, వైద్యరంగంలో తన వంతు సేవలందిస్తూ స్టేడియంలోని క్రీడాకారులకు ఎల్లప్పుడూ ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకుంటూ వైద్య రంగంలో విశిష్ట సేవలందిస్తున్న ఏఎన్ఎం రజిత, నర్సంపేట స్టేడియంలో ప్రతిరోజు వాకింగ్ చేస్తూ 120 కేజీల బరువు నుండి ఎంతో పట్టుదల కృషితో ప్రతి రోజు వాకింగ్ చేస్తే 60కేజీల ఇలా బరువు తగ్గిన ఆయేష గారిని ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ ఎలక్ట్ గవర్నర్, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ సన్మానించారు. ఈకార్యక్రమంలో నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆడెపు సదానందం, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ కోశాధికారి సంకినేని కృష్ణ, ప్రధానోపాధ్యాయులు కాంతారావు, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు మల్లేష్, అహ్మద్ పాష, నల్ల రాజశేఖర్ రెడ్డి , సంతోష్, శ్రీధర్, నల్ల వీర ప్రతాప్, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.





## మృతుడి కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణానికి చెందిన 19వ వార్డు సీనియర్ కాంగ్రెస్ నాయకులు స్వాతంత్ర్య సమర యోధులు కీర్తిశేషులు కీసరి ముత్తయ్య సతీమణి కీసరి ముత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. కిసరి ముత్తమ్మ కుమారులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కీసరి నరేందర్, కీసరి వెంకటేశ్వర్లును పరా నర్సంపేట ఎమ్మెల్యే పెద్దలు దొంతి మాధవ రెడ్డి పరామర్శించారు. టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ,మాజీమార్కెట్‌చైర్మన్‌ఎర్ర యాకుబ్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఎలకంటివిజయ్‌కుమార్, ములుకలసాంబయ్య, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, పేరం బాబురావు, నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పూరషోత్తం సురేష్, నాయకులు బీరం భరత్‌రెడ్డి,రామగోని శ్రీనివాస్,కొయ్యడి సంప త్, గీరగాని రమేష్, కొప్పు అశోక్, ధోని చేరాలు, కొండి రాజేష్ పాల్గొన్నారు.

## రాయల సుభాష్ చంద్రబోస్ నివాళి

**ప్రజాపక్షం/ నర్సంపేట:** నర్సంపేట డివిజన్ కేంద్రంలో పార్టీ ఆఫీసులో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో భారత విప్లవోద్యమ అగ్రనాయకులు, ప్రతిఘటనోద్యమ రథసారథి రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 9వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) రెండు తెలుగు రాష్ట్రాల విప్లవోద్యమ నాయకుడు అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీకి దాదాపు రెండున్నర దశాబ్దాలకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా, కేంద్ర కమిటీ నాయకునిగా కొనసాగుతూనే ఖమ్మం, వరంగల్, తూర్పు, పశ్చిమగోదావరి ఏజెన్సీ ఉద్యమానికి దశాబ్దల కాలం ప్రతిఘటన దళాల నిర్మాణానికి పునాదులు వేస్తూ తీవ్ర కృషి కొనసాగించారని గుర్తు చేశారు. ప్రగతిశీల మహిళా సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూలక్క, ఐఎఫ్‌టియూ డివిజన్ నాయకులు కుమార్, ప్రదీప్, అఖిల భారత రైతుకుల సంఘం(ఏఐకేఎంఎస్) డివిజన్ నాయకులు రాజు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు వీరస్వామి, అశోక్, సాంబన్న తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పట్టణంలోని ధర్మకంచ బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2014–15 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఆనాటి ఉపాధ్యాయులు అయిలయ్య, ఇబ్రహీం, రాజేంద్రకుమార్, రమేష్, సత్తయ్య, బాలరాజు, జ్యోతి, పద్మజ, మారుతి ప్రసాద్, ఆంజనేయులు, సత్యనారాయణ, సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కట్ట కృష్ణ సతీమణి కట్ట పుష్ప మృతిచెందారు.కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు గౌడ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఇందిర, కృష్ణస్వామి, శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, బాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## స్థలాల క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతం



**ప్రజాపక్షం/జనగామప్రతినిధి :** స్థలాల క్రమబద్ధీకరణ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చే యాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఆదివారం సంబంధిత అధికారులు, సి బ్బందితో గూగుల్‌మీట్‌ను కలెక్టర్ నిర్వహించి ఎల్‌ఆర్‌ఎస్‌పై అవగాహన పరిచారు. ఈ సం దర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గూగుల్ మీట్ ద్వారా ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. మున్సిపల్ వార్డులలో, గ్రామ పంచాయితీలలో సమావేశాలు ఏర్పాటుచేసి ఎల్‌ఆర్‌ఎస్‌పై ప్రజలకు అవగాహన పరుచాలన్నారు. మండల కార్యాలయాలలో జనగామ, స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీలలో ఎల్‌ఆర్‌ఎస్ సమాచారాన్ని ప్రచారం చేపట్టాలని, గ్రామ పంచాయితీలలో ఫ్లెక్సీలు ముద్రించి హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేయాలన్నారు. ఆర్డీవోలు వెంకన్న, గోపిరామ్, జిల్లా పంచాయితి అధికారి స్వరూప, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## ధర్మాని బాయి బృందానికి సన్మానం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ రంగశాయిపేటలో ధర్మాని బాయి మహిళా సభ్యులను సేవాలాల్ గోరుమాటి మలావ్ వెల్ఫేర్ వెల్ఫేర్‌కు చెందిన సభ్యులను ఘనంగా సన్మానించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ధర్మాని యాడి సభ్యులను సత్కరించి అభినందించారు. బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ ప్రాంగణంలో హోలీకి ముందుగా ఘనంగా ఆటపాటలతో డాన్సులు చేశారు. ఈ కార్యక్రమంలో గోర్ సిక్వాడి ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ కున్సోత్ హట్యానాయక్, రిటైర్డ్ అడిషనల్ డీసీపీ రాగ్యా నాయక్, రిటైర్డ్ ఏఎస్సై సమ్మలాల్ జాటోతు, వరంగల్ జిల్లా గోర్ శిక్వడి హసభి మహేశ్వర్, కారోబారి రాము నాయక్, రాయి సేనా స్టడీ సెంటర్ తెలంగాణ బాధ్యుడు మల్సూర్ నాయక్, గోర్ బంజార సేవాలాల్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాదావత్ బాలాజీనాయక్, గోర్మలావ్ ప్రెసిడెంట్ రవీందర్, సదర్‌లాల్, హనుమంతు, సోనా బాయి, సువర్ణ బాయి, నాగమణి బాయి, సుజాత బాయి, అనూష బాయి తదితరులు పాల్గొన్నారు.

✻ **బల్దియాలోని** శానిటేషన్ మహిళా కార్మికులను శనివారం సన్మానించడం జరిగింది. ఔట్ సోర్సింగ్ జేఏసీ అధ్యక్షుడు కొత్తకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. మహిళలు చదువుతోపాటు ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన మున్సిపల్ కార్మిక ఉద్యోగ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సుద్దాల కుమార్, అరిసం ప్రవీణ్, రాము, ప్రభాకర్, ఇందిర, కోమల తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరానికి అనుహ్యా స్పందన



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు ప్రజా గ్రంధాలయంలో రక్తదాన శిబిరంలో పెద్దసంఖ్యలో యువకులు రక్త దానం చేసారు. ఆదివారం రెడ్ క్రాస్ సొసైటీ, ఎన్ఎస్ఎస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్ మాట్లాడుతూ రక్తదానం చేయడమంటే ప్రాణ దానం చేయడమేనన్నారు. కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రక్త దాతలకు ధృవీకరణ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ వైద్యులు డా. కిషన్ రావు, శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ఇంచార్జీ సౌమ్య, కొత్తకొండ దేవాస్థానం మాజీ ఛైర్మన్ చంద్రశేఖర్ గుప్తా, గజ్జెల రమేష్, బొల్లంపెల్లి రమేష్, గనబోయిన శ్రీకాంత్, అనిల్, తాళ్ల అరవింద్, వల్లెపు మహేందర్, నితిన్, తదితరులు పాల్గొన్నారు.

## భర్మస్వామి ఆలయకమిటీ చైర్మన్‌గా పిల్లి శివకుమార్

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలోని శ్రీభర్మస్వామి దేవాలయ కమిటీ నూతన ఛైర్మన్‌గా పిల్లి శివకుమార్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వైస్ చైర్మన్‌గా స్వామిని, కోశాధికారిగా తలారి అశోక్, కమిటీ సభ్యులుగా బోను పుల్లయ్య, బేస్త కిష్టయ్య, ఈరన్ లచ్చయ్య, సంద్ర లక్ష్మయ్య, మ్మరి సురేశ్, బుర్ర అనీల్‌గౌడ్, చింత మదు, బొమ్మిడాల దశరథలను ఎన్నుకున్నారు. అనంతరం నూతన ఛైర్మన్ గా ఎన్నికైన శివకుమార్‌ను ఘనంగా సన్మానించారు.

## బ్యాంకులో చోరికి యత్నం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** దొంతి గ్రామ యూనియన్ బ్యాంకులో గుర్తుతెలియని వ్యక్తులు చోరికి యత్నించిన ఘటన ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపినవివరాల ప్రకారం మండలంలోని దొంతి యూనియన్ బ్యాంకులో ఆదివారం అర్ధరాత్రి 1.30 గంటల ప్రాంతంలో పెద్ద శబ్దం రావడంతో గమనించిన బిల్డింగ్ ఓనర్ వెంటనే అసిస్టెంట్ మేనేజర్‌కు విషయం తెలిపాడు. వెంటనే అక్కడకు చేరుకున్న అసిస్టెంట్ మేనేజర్ పరిశీలించగా కిటికిలు ధ్వంసమయ్యాయని తెలిపారు. ఈ విషయమై అసిస్టెంట్ మేనేజర్ కునాల్ గౌతమ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## మమునూరు విమానశ్రయాన్ని సందర్శించిన నాయకులు



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** వరంగల్ పట్టణంలోని మమూనూరు విమానశ్రయాన్ని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య మాట్లాడుతూ 1930లో నిజాం కాలంలో ఏర్పాటు కాబడిన మామునూరు విమానాశ్రయం 1981 వరకు సేవలందించిందన్నారు.మధ్యకాలంలో కొన్ని సంవత్సరాలు నిరుపయోగంగా ఉన్న విమానాశ్రయాన్ని ఇప్పుడు మళ్లీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాని మీద దృష్టి సారించి ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి నిధులు కేటాయించడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. పభుత్వాలు భూసేకరణకు నిధులు కేటాయించడం శుభ పరిణామమని వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించి ఎయిర్ ఫోర్ట్‌ను పూర్తి చేసి రాకపోకలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ నాయకులు సింగారపు బాబు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి కుమార్, ఎండి బషీర్, వలదాసు దుర్గయ్య, యారా ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగులకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** పెన్షనర్స అసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు స్టేట్ గవర్నమెంటు పెన్షనర్స్ అసోసియేషన్, తెలంగాణ కాశీబుగ్గ యూనిట్ సమావేశం ఆదివారం యూనిట్ అధ్యక్షుడు తుమ్మ వీరయ్య అధ్యక్షతన స్థానిక సరస్వతి విద్యానికేతన్ స్కూల్‌లో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథులుగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వీరస్వామి, రాష్ట్ర ఉపాధ్యాక్షుడు వెలిశోజు రామ మనోహర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజయ్య, అతిథులుగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కర్రు సుధీర్ బాబు, సదానందం హాజరయ్యారు. లైఫ్ సర్టిఫికెట్ల, ఇన్ కమ్ టాక్స్ ఈ ఫైలింగ్‌ను పెన్స్‌నర్స్‌కు ఉచితంగా చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బ్లూచిప్ హన్మకొండ మేనేజర్ లింగాల రఘుపతి, మహిళా పెన్షనర్స్ రాజేశ్వరి, కాదంబరి, చంద్రకళ, భాగ్యలక్ష్మి, ఉషారాణి, రాజమణి, పూరుగొండ భాగ్యమ్మ, సరళలను ఘనంగా సన్మానించారు.

## కొహెడలో జెఎస్ఆర్ చలివేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/కొహెడః** సిద్దిపేట జిల్లా కొహెడ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జేఎస్ఆర్ చలివేంద్రమును బిజెపి కొహెడ మండల అధ్యక్షుడు జాలిగం రమేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి జేఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా వరుసగా నాల్గొవ ఏటా వేసవికాలంలో బాట సారులకు ప్రజల దాహార్తిని తీర్చేందుకు కూలింగ్ వాటర్ చలివేంద్రంను నియోజకవర్గంలోని పలు చోట్ల లక్షలాది రూపాయల ఖర్చుతో కూలింగ్ వాటర్‌ను నాలుగు నెలల పాటు అందిస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం వేంకటేశం, మ్యాకాల రజినీకాంత్‌రెడ్డి, గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ జగన్, రాంచంద్రరెడ్డి, గోగికారి సతీష్, బండ సుమన్, హరీష్, ప్రభాకర్‌రెడ్డి, పద్మారెడ్డి, నాగిరెడ్డి,ఆటో యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**ప్రజాపక్షం/దుబ్బాక:** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన దుబ్బాక మండలం ఆకారం గ్రామ శివారులో చోటు చేసుకుంది. దుబ్బాక ఎస్ఐ గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం...పోతారం గ్రామానికి చెందిన ఎర్రోళ్ల నరేశ్(28) అత్తగారిలైన కామారెడ్డిజిల్లా బీబీపేట మండలం మల్లాపూర్ గ్రామంలో భార్య రెండవ కాన్పులో కుమారైకు జన్మనివ్వడంతో వారందరినీ తీసుకురావడానికి నరేశ్ ద్విచక్ర వాహనంపై పోతారం నుండి ఆదివారం మధ్యాహ్నం బయలు దేరారు. ఈ క్రమంలో చౌదర్‌పల్లి క్రాసింగ్ దగ్గరల్లో ఎదురుగా వస్తున్న ఆటో, నరేశ్ ద్విచక్ర వాహనంను బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నరేశ్ తలకు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని నరేశ్ మృతదేహాన్ని దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రోజూవారీ మెనూ పక్కాగా అమలు చేయాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** రోజువారి మెనూ పక్కాగా అమలు చేయాలని, రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లో పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం హవేలీ ఘన్ పూర్ మండలంలో ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనకబడిన తరగతుల బాలికల రెసిడెన్షియల్ స్కూల్ కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. అదే విధంగా విద్యార్థులతో మమేకమై మాట్లాడి, ఎక్కడ నుంచి వచ్చారు..? ఎలా చదువుతున్నారు..? ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనాన్ని సమయానికి అందిస్తున్నారా..? వంటి వివరాలను అడిగి తెలుసుకుంటూ,వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించి, చక్కగా చదువుకొని ఉన్నత విలువలతో తమ లక్ష్యాలను సాధించాలని మార్గనిర్దేశం చేశారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

## దుర్గమ్మ సన్నిధిలో... కిక్కిరిసిన భక్తజనం





**ప్రజాపక్షం/పాపన్నపేట:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని క్షేత్రంలో భక్తులతో ఆదివారా కిక్కిరిసింది. ఏడుపాయల వనంలో ఎటు చూసినా జనంతో నిండిపోయింది. భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారు తల్లిగా విరాజిల్లు తున్న ఏడుపాయల వన దుర్గమ్మకు మొక్కులు చెల్లించుకోవడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో సందడిగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గలగల పారుతున్న మంజీరా నదిలో, చెక్ డ్యాం వద్ద పుణ్యస్నాలు ఆచరించి దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఏడుపాయ క్షేత్రంలోని సత్రాలే కాకుండా, బ్రిడ్జికి అవతలి వైపు ఉన్న ప్రైవేట్ రూములున్నీ నిండిపోయాయి. వనంలోని చెట్ల కింద వంటావార్పు చేసుకుని భక్తులు సేదా తీరారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏడుపాయల ఈవో చంద్రశేఖర్, రవి, సూర్య శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, బ్రహ్మాచారి, నర్సింలు, వరుణాచారి, భత్తిని రాజు తదితరులు ఏర్పాటు చేశారు. వేద పండితులు శంకర శర్మ, పార్థివ శర్మ, మురళీధర్, రాజశేఖర్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించగా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తగిన బందోబస్తు చర్యలు చేపట్టారు.

## అభివృద్ధి నిధులు మంజూరుపై హర్షం

**ప్రజాపక్షం/మహాదేవపూర్;** మండలంలో అభివృద్ధి పనులకు నిధుల,మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం మంజూరు పై హర్షం వ్యక్త చేస్తూ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి ఆదివారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మండల అభివృద్ధికి రాష్ట్ర మంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ మండల ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నారని తెలిపారు.నిధుల మంజూరుతో మండలంలో రోడ్ల నిర్మాణంతో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని,అగ్రిమాపక కేంద్రం ఏర్పాటుతో పాటు సిబ్బదిని శాశ్వత ప్రాతితదికన నియమించడంతో అగ్నిప్రమాదాలను నివారించవచ్చని దీనితో ఆస్తి నష్టాలు జరగకుండా కాపాడడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.రాబోయో రోజుల్లో మండలానికి మరిన్నినిధులు వస్తాయని మరింత అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు.

09 లింగాలఘణపురం 01

## 16నజరిగే బహిరంగ సభకు తరలిరావాలి

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** ఈనెల 16న ఆదివారం స్టేషన్ ఘనపూర్‌లో జరిగే సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యే భారీ బహిరంగ సభకు తరలిరావాలని జనగామ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొల్లూరి నర్సింహులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు మండలంలోని లింగాలఘనపురం, బండ్లగూడెం, గుమ్మడవెల్లి, జీడికల్, రామచంద్రగూడెం గ్రామాలలో రాష్ట్ర నాయకులు కీసర దిలీప్‌రెడ్డి, జీడికల్ దేవస్థాన చైర్మన్ మూర్తి, మండల నాయకుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఆదివారం వారు మాట్లాడుతూ బూత్‌కు 150 మంది తగ్గకుండా బహిరంగ సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బస్వగాని అనిల్‌గౌడ్, బుషిగంపల ఆంజనేయులు, పార్టి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ ఆలయ నిర్మాణాలకు విరాళం

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలంలోని జీడికల్ గ్రామంలో గల యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లిఖార్జున స్వామి, ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణాలు ఏర్పాటుచేస్తున్న సందర్భంగా ఆదివారం యాదవ సంఘం వారికి మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి రూ.10వేల విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సింహులు, కాంగ్రెస్ నాయకులు కీసర దిలీప్‌రెడ్డి, జీడికల్ దేవస్థాన చైర్మన్ మూర్తి, నాయకులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ సిద్దిపేట

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** మాజీ సీఎం కేసీఆర్, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావులు సిద్దిపేట ప్రాంతాన్ని అభివృద్ధి చేశారని, సిద్దిపేట ప్రాంత ప్రజలు చాలా అదృష్టవంతులని ఎమ్మెల్సీ మధుసూదనచారి అన్నారు. చిన్నకోడూర్ మండల కేంద్రంలోని శ్రీ వీర భధ్ర స్వామి విగ్రహ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కరించబడని సమస్యలను , చాలా సమస్యలను కేసీఆర్ పరిష్కరించారని అన్నారు. కేసీఆర్ హయంలో చెరువులు, కుంటలు నీటితో నిండి రైతులకు సాగు నీరు అందించిన్నట్లు తెలిపారు. విగ్రహా ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనడం నా అదృష్టమని ఎమ్మెల్సీ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాధకృష్ణశర్మ, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, గంగాపూర్ సొసైటీ చైర్మన్ కనకరాజు, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు ఉమేష్ చంద్ర తదితరులు ఉన్నారు.

## లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయమని లయన్స్‌క్లబ్ గవర్నర్ కుందూరు వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం బచ్చన్నపేట లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో రూ.6లక్షల విలువగల వైకుంఠ రథం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ద్వారా ఎన్నో సేవలు చేశామని తెలిపారు. ఇక ముందు సేవలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరుశరాములు, రీజినల్ చైర్ పర్సన్ రవీందర్‌రెడ్డి, జోనల్ చైర్‌పర్సన్ జయహరి, పూర్వ రీజియన్ చైర్‌పర్సన్ ప్రతాప్‌రెడ్డి, పూర్వ జోనల్ చైర్‌పర్సన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి, కార్యదర్శి ముశిని రాజుగౌడ్, కోశాధికారి గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయ సాధనకు పాటుపడదాం

*ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



ప్రజాపక్షం / కోనరావుపేట : మహనీయుల ఆశయ సాధన కోసం పాటుపడదామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో వృద్ధుల వికలాంగుల వితంతువుల సంక్షేమం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం నాగారం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి చౌడమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ పరిపాలకుల చేతుల్లో మగ్గుతున్న భారతదేశాన్ని బ్రిటీష్ చెర నుండి విడిపించడానికి పోరాటం చేసిన ఒక గొప్ప యోధులు అల్లూరి సీతారామారాజు అని అన్నారు. ఆ కాలంలో విప్లవ ఉద్యమం తోని బ్రిటీష్ పాలకులపై తిరగబడినారని తెలిపారు. అణచివేతకు గురవుతున్న పేద ప్రజలకు అండగా ఉండి పేద ప్రజల అభ్యున్నతి కి ఎంతో తోడ్పాటు అందించారని దేశ స్వాతంత్ర్యంలో అనేక మంది మహనీయులతో కలిసి ఎంతో పోరాటం చేశారన్నారు. ఇలాంటి మహనీయుల చరిత్ర పౌరులు తెలుసుకుని వారి అడుగు జాడల్లో నడవాలని సూచించారు. 13 సంవత్సరాల క్రితం భూమి పూజ చేసుకుని నేడు మళ్లీ నా చేతుల మీదుగా ప్రారంభం చేసుకోవడం ఆనందదాయకం గా ఉందన్నారు. నేను సైతం విద్యార్థి దశలో అణచివేతకు వ్యతిరేకంగా పోరాటం చేశానని ఆనాటి రోజు ను గుర్తు చేసుకున్నారు. నాడు జెడ్పిటిసిగా ఎంపిపిగా ప్రతిపక్షంలో ఉన్న నాడు మన ప్రాంతంలో అనేక నిధులు తీసుకురావడం జరిగిందని 13 మాసాల క్రితం మీ బిడ్డగా మీరు ఇచ్చి న అవకాశాన్ని ఉపయోగించుకుంటూ వెనుకబడిపోయిన వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, ఏఎంసి చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి, నాయకులు చేపూరి గంగాధర్, గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు అమలు: డిహెచ్‌పిఎస్




ప్రజాపక్షం/ కాసిపేట :దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) ఆధ్వర్యంలో మార్చి 10,11,12 తేదీల్లో వేములవాడలో నిర్వహించే రాష్ట్ర సమావేశాలను విజయవంతం చేయాలని కోరుతూ కాసిపేట మండలం సోమగూడెంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా డిహెచ్‌పిఎస్ ఇంచార్జి దాగం మల్లేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై హింస, హత్యలు, అత్యాచారాలు, దోపిడిలు రెట్టింపు స్థాయిలో పెరిగాయని, దళితుల ఆర్థిక, రాజకీయ, సామాజిక హక్కుల పరిరక్షణ కోసం కుల వివక్షత నిర్మూలన కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సుప్రీం కోర్టు, హైకోర్టు జడ్జిల నియామకాల్లో ఎస్‌సి,ఎస్‌టి, బిసి, మైనారిటి మహిళలకు రిజర్వేషన్‌లు అమలు చేయాలని, అలాగే ప్రైవేటు రంగాల్లో రిజర్వేషన్లు తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు. డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, పోరాటాలు నిర్వహించేందుకు భవిష్యత్తు కార్యాచరణ రూపొందించామని వేములవాడలో జరిగే రాష్ట్ర సమావేశాలకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జాడి పోచం, ఎఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి లక్ష్మణ్, దుర్గం సుధాకర్, గోపి, శ్రీనివాస్, బత్తుల శ్రీనివాస్, రాకేష్, రాయమల్లు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి పోలీసుల ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్




ప్రజాపక్షం/ మందమర్రి : మందమర్రి పోలీసుల ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, ప్రెస్ సభ్యుల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ ఆదివారం ఉత్సాహంగా జరిగింది. డ్రగ్స్ వ్యతిరేకతకు ప్రాధాన్యత ఇస్తూ యాంటి డ్రగ్స్ పేరిట నిర్వహించిన ఈ మ్యాచ్‌లో రెండు జట్ల మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది. ముందుగా బ్యాటింగ్ చేసిన పోలీసుల జట్టు నిర్ణీత 14 ఓవర్లలో 111 పరుగులు చేసింది. ఇందులో ఎస్ఐ 37 పరుగులు చేయడమే కాకుండా, బౌలింగ్‌లోనూ అదరగొట్టి 4 ఓవర్లలో 4 వికెట్లు తీసి జట్టును ముందుండి నడిపించారు. లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ప్రెస్ జట్టు చివరి వరకు పోరాడినా, 14 ఓవర్లలో 110 పరుగులకే పరిమితమైంది. చివరి ఓవర్లో ఉత్కంఠ భరితమైన క్షణాలు చోటుచేసుకోగా, ఒక పరుగుతో పోలీసుల జట్టు విజయం సాధించింది. క్రీడాస్ఫూర్తిని పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలు అవసరమని, సమాజంలో డ్రగ్స్ ముప్పును నిర్మూలించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఏసిపి రవీందర్ తెలిపారు. మ్యాచ్ అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి, రెండు జట్లకూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులతో పాటు ప్రెస్ సభ్యులు, స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు. ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ అనుభవాన్ని ఎంతో ఆస్వాదించిన ఆటగాళ్లు, ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరారు.

# అమరజీవి జాకబ్‌కు ఎఐటియుసినివాళులు



ప్రజాపక్షం/గోదావరిఖని : ప్రజా కళాకారుడు, గజల్ గాయకుడు,ఐపీటీఏ జాతీయ నాయకుడు అమరజీవి జాకబ్ వర్ధంతి కార్యక్రమాన్ని గోదావరిఖని పట్టణంలోని న్యూ అశోక థియేటర్ వద్ద ఆదివారం నిర్వహించారు. జాకబ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పించినట్లు ఎఐటియుసి రామగుండం నగర అధ్యక్షులు అబ్దుల్ కరీం తెలిపారు.

# ఎన్‌టిపిసిలో అంబేద్కర్ జ్ఞానమాల



ప్రజాపక్షం/గోదావరిఖని : ఎన్‌టిపిసి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, కాంగ్రెస్ పార్టీ 4వ డివిజన్ అధ్యక్షుడు భరత్‌గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్, పూలే జ్ఞానమాల కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీన, అణగారిన వర్గాల ప్రజల కోసం పోరాడిన అంబేద్కర్, పూలే ఆశయాలను ప్రతిఒక్కరూ నెరవెర్చాల్సన్నారు.ఈకార్యక్రమంలోనాయకులుదొమ్మటి శేఖర్, పెగడపల్లి నారాయణ, దుర్గం నరేష్, నాగభూషణం, రమేష్, సాయి, లక్ష్మణ్, కుమారస్వామి, రాజేందర్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# కుందనపల్లిలో మహిళలకు సన్మానం




ప్రజాపక్షం/రామగుండం : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కుందనపల్లిలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జిల్లా అధ్యక్షుడు కొండల రాజేందర్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామ అంగన్వాడీ టీచర్లు, సహాయకులు, ఆశ కార్యకర్తలు, ప్రజా సేవల్లో పాల్గొనే మహిళలను ఆదివారం ఘనంగా సత్కరించారు. మహిళల సమక్షంలో కేక్ కోసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అహ్మద్ షఫీయోద్దీన్, చాంద్ పాషా, జాగటి శాంతమ్మ, బొగె లింగమూర్తి, గద్దం సత్యనారాయణ, రామ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# 'రాయల' ఆశయాలను కొనసాగిద్దాం



ప్రజాపక్షం/గోదావరిఖని : విప్లవ మేధావి ప్రతిఘటన ఉద్యమ దళపతి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అలియాస్ రవన్న 9వ వర్ధంతి సభను సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. భూస్వాములకు, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడిన రాయల సుభాష్ చంద్రబోస్ ఆశయాలను ప్రతిఒక్కరూ కొనసాగించాలని న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈదునూరి నరేష్ కోరారు. రవన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ.కృష్ణ, జిల్లా నాయకులు చిలుక శంకర్, ఈదునూరి రామకృష్ణ, ఐ.రాజేశం, డి.బుచ్చమ్మ, ఎం.కొమురయ్య, చింతల శేఖర్, ఎర్ర రవికుమార్, ఐ.సాంబయ్య, లక్ష్మి, పద్మ, శ్రీనివాస్, సంతోష్‌లు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీమల్లిఖార్జునస్వామి కల్యాణం

* పట్నాలు, పూనకాలతో
మార్మోగిన జాతర



**ప్రజాపక్షం/అంతర్గాం :** ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో జనాదరణ పొందిన జాతరల్లో పెద్దపల్లి జిల్లాఅంతర్గాం మండలంలోని మూర్మూర్ కొమురన్న జాతర ఒకటి. మూర్మూర్ వద్ద ఉన్న శ్రీమల్లిఖార్జునస్వామి దేవాలయం వద్ద ప్రతిఏటా ఈ జాతరను నిర్వహిస్తున్నారు. ఆదివారం శ్రీమేడలాదేవి కేతమ్మ సహిత శ్రీమల్లిఖార్జునస్వామి కల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అవరణలో
ఇప్పలపల్లి భరత్‌స్వామి జంగమ మహేశ్వరులచే ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో పంచరంగుల చూర్ణంతో ప్రధాన ఘట్టమైన పెద్దపట్నం వేశారు. అనంతరం కల్యాణ మంటపంలో స్వామి వారి కల్యాణం జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని, అమ్మవార్లను దర్శించుకున్నారు. సోమవారం తెల్లవారుజామున కల్యాణ వేదిక వద్ద అగ్నిగుండం ప్రవేశం కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు జాతర కమిటీ ఛైర్మన్ గోపు అయిలయ్య యాదవ్ తెలిపారు.
అనంతరం భక్తులు బోనాలతో స్వామి, అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకుంటారు. శనివారం రాత్రి శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్ల మధ్య ఉత్సవ విగ్రహాలను జాతర కమిటీ ఛైర్మన్ గోపు అయిలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఊరేగింపుగా దేవాలయం వద్దకు తీసుకవచ్చారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం కార్యక్రమం చేపడ్తున్నారు.

## ఉచిత కాలేయ వైద్య శిబిరం నిర్వహించిన కొలుగూరి మాన్విత

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామంలో ఆదివారం రోజున యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ వారి ఆద్వర్యంలో ఉచిత కాలేయ వైద్య శిబిరంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, యశోద హాస్పిటల్ డా.నవీన్ పొలవరపు, జగిత్యాల ఐఎంఏ అధ్యక్షులు డా.హేమంత్ కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలేయ వ్యాధులు నిశ్శబ్దంగా శరీరంలో ఎక్కువైపోతాయని, వ్యాధి ముదిరిపోయే వరకు కూడా చాలా మందిలో ఎలాంటి లక్షణాలు ఏర్పడవని, కొవ్వు కాలేయం, మద్యం సేవించడం, ఆయిల్ ఫుడ్స్ ఎక్కువ తీసుకోవడం, వైరల్ ఇన్ఫెక్షన్లులు అత్యంత సాధారణమైన కారణాలు అని చెప్పవచ్చని, నిశ్శబ్దంగా కల క్రమేనా మి కాలేయాన్ని దెబ్బ తిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరు కొన్ని నెలలకోసారి కాలేయ సంబధిత రక్త పరీక్షలు, స్కాన్ చెపించుకోవాలని యశోద హాస్పిటల్ డా.నవీన్ పొలవరపు అన్నారు. ఉచిత కాలేయ వైద్య శిబిరంలో కాలేయానికి సంబంధించిన హెపటైటిస్ బి, మరియు సి రక్త పరీక్షలు, కలేయంలోని కొవ్వు స్థాయిని తెలుసుకోవడానికి ఫైబ్రోస్కాన్ పరీక్షలు ఉచితంగా చేయడం జరిగిందని, కాలేయ ఉచిత వైద్య శిబిరంలో అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు డా.కొలుగూరి మన్విత దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.మన్విత రావు, మాజీ ఏఎంసి ఛైర్మెన్ దామోదర్ రావు, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్ మహేష్, యశోద హాస్పిటల్ వైద్య సిబ్బంది, ధరూర్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ రేషన్ కిట్ల పంపిణీ



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్ పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్‌హాల్‌లో అన్సార్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం రంజాన్ రేషన్ కిట్లు ట్రస్టు సభ్యులు పంపిణి చేశారు. అనంతరం ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ కాగజ్‌నగర్ వార్డుల్లో ఇంటింటికి సర్వే నిర్వహించి పేద ప్రజలకు, వితంతువులకు, కూలీ పనిచ చేసే వారికి, వికలాంగులకు 115 మంది మహిళలకు బియ్యం, పప్పు, చక్కెర, పసుపుపొడి, మిర్చిపొడి,నూనె, అల్లం, ఎల్లిపాయ, గోధుమలు, గోధుమ పిండి, బేషన్ పిండి, చింతపండు, రంజాన్ రేషన్ కిట్లు తయారు చేసి వారికి పంపిణి చేశారు. అదే విధంగా 115 మందికి 500 రూపాయల చొప్పున ఇచ్చామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దారుల్ అన్సార్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి ముఫాహం అహ్మద్; జాయింట్ సెక్రటరి హాఫీజ్ రియాజ్, కోశాధికారి రహీం మల్నాస్, అబ్దుల్ షకీర్, ట్రస్టు కో సభ్యులు అబ్దుల ముఖీమ్, ఖాజా సలావుద్దీన్, పాల్గొన్నారు.

## కార్మికుడి కుటుంబానికి అండగా ఐసిబిఎఫ్ బీమా ఇన్స్యూరెన్స్



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని ధర్మోర గ్రామానికి చెందిన పత్రి రాజేశ్వర్ అనే కార్మికుడు బతుకు దెరువు కోసం ఖతార్ దేశం వెళ్లి అక్కడ తెలంగాణ గల్ఫ్ సమితిలో చేరి సాంస్కృతిక బృందంలో డప్పు కళాకారుడిగా అక్కడ జరిగే కార్యక్రమాల్లో పాల్గొనేవాడు. అప్పుడు తెలంగాణ గల్ఫ్ సమితి కార్మిక సంఘం వారు అతడికి 125రియల్స్‌తో ఐసిబిఎఫ్, ప్రమాద భీమా ఇన్సూరెన్స్ చేపించారు. దురదృష్టవశాత్తు పత్రి రాజేశ్వర్ మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఇన్స్యూరెన్స్ ఇండియా రూపాయల్లో రూ. 23లక్షల 80వేలు రాజేశ్వర్ భార్య అకౌంట్‌లో జమ చేశారు. ఈ ఇన్స్యూరెన్స్ ఆ కుటుంబాన్ని ఆదుకుంది. దీనికి కారణమైన తెలంగాణ గల్ఫ్ సమితికి ఆ కుటుంబ సభ్యులు, కుల పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. గల్ఫ్‌లో మరణించిన కార్మికులకు ప్రభుత్వం ద్వారా వచ్చే రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియాను కూడా అందచేయాలని, వికలాంగురాలైన ఆయన కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని అనిల్ ఈరవత్రికి ఫోన్ చేసి మాట్లాడటంతో ఆయన సానుకూలంగా స్పందించారని తెలంగాణ గల్ఫ్ సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ జేఏసీ ఉద్యమ నాయకులు చెన్నామనేని శ్రీనివాస్ రావు, గుగ్గిల్ల రవి గౌడ్, సుందర గిరి శంకర్ గౌడ్, కారం మారుతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ జీవిత బీమా చెక్కు అందజేత



**ప్రజాపక్షం/ తిర్యాని:** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం తిర్యాని గ్రామానికి చెందిన గంటి హెరాల్డ్ విల్సన్ మూడు సంవత్సరాల క్రితం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో బొద్దుల లలిత రమేష్ ఆధ్వర్యంలో రూ. 54,510 రూపాయలతో పాలసీ తీసుకున్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో విల్సన్ మృతి చెందడంతో ఆయనకు ఉన్న శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స పాలసీ ద్వారా రూ. 22,88,750 రూపాయల భీమా మంజూరైంది. ఈ మొత్తాన్ని తిర్యాని ఎస్ఐ శ్రీకాంత్, మాజీ జడ్‌పిటిసి జువ్వాడి అనిల్ గౌడ్ చేతుల మీదుగా నామిని అయిన ఆయన భార్య మడావి ప్రమీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. శ్రీనివాసరెడ్డి, ఎజిఎం అట్ల సురేష్, డివిజనల్ మేనేజర్ గుండ రాజు, ఏరియా మేనేజర్‌లు నూనె ప్రశాంత్, డికొండ స్వాతి, ఎగ్జిక్యూటివ్‌లు పేట ప్రసాద్, సంపత్, మంతెన మౌనిక బొమ్మకంటి సరిత, కంపెని డెవలప్‌మెంట్ ఆఫీసర్స్, సేల్స్ ఆఫీసర్స్, నాయకులు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, మార్త శంకర్ గౌడ్, సాగర్, సారా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువును బాధ్యతగా భావించాలి

ప్రొఫెసర్ డాక్టర్ జి.బాలకిషన్

**ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి :** విద్యార్థులు చదువును భారంగా కాకుండా బాధ్యతగా భావించాలని, ఉన్నత స్థాయి వ్యక్తుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకుని సంకల్పంతో సాధన చేస్తే ఉన్నత శిఖరాలకు మార్గమవుతుందని తెలంగాణ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ జి.బాలకిషన్ అన్నారు. ఆదివారం సత్యశోధక్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేవానికి తెలంగాణ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ జి.బాలకిషన్ ముఖ్యఅతిథిగా స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి కె.సాల్మన్, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎం.బాలయ్య గౌరవ అతిథులుగా విచ్చేయనైనది. పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథి ప్రొఫెసర్ డాక్టర్ జి.బాలకిసన్ మాట్లాడుతూ పాఠశాల విద్యా అనేది జీవితంలో అత్యంత కీలకమైనదని విషయ పరిజ్ఞానంతో కూడిన విద్యను పెంపొందించుకోవటంలో ప్రతిఒక్కరూ ముందుండాలని కోరారు. దేశంలోనే ప్రసిద్ధి చెందిన వివిధ ఉన్నత విద్యా సంస్థలలో చదవటం లక్ష్యంగా పెట్టుకునిశ్రమిస్తే దేశం గర్వించే స్థాయికి చేరుకుని రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉంటారన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గంగారెడ్డి, అనిల్, రవి, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.







## మదిరె కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు..

**ప్రజాపక్షం/ఖానాపూర్:** ఖానాపూర్ తెలంగాణ ఉద్యమకారుడు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మదిరే సత్యనారాయణ తండ్రి,మాజీ నీటి సంగం ఛైర్మన్ మదిరె చిన్న పెద్దులు ఇటీవల మృతిచెందగా,ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.పార్టీ తరపున పూర్తి మద్దతుగా ఉంటామని హామీ ఇచ్చారు.వారితో పాటు నిర్మల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ భీమ్‌రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా భీమన్న జాతర



**ప్రజాపక్షం/ రెబ్బెన :** రెబ్బెన మండలం గోలేటిలోని భీమన్న ఆలయంలో భీమన్న జాతరను పూజారి హనుమంతు, జాతర నిర్వాహకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు వేకువజాము నుండే వచ్చి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఈ జాతరకు జిల్లా సివిల్ జడ్జి యువరాజ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను జాతర ప్రత్యేకతను గురించి అడిగి తెలుసుకున్నారు. జాతర సందర్భంగా నిర్వాహకులు పులిహోర పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన ఎస్ఐ డి. చంద్రశేఖర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ గౌడ్, కిషన్ గౌడ్, వెంకటేష్, సురేందర్ రాజు, జాతర నిర్వాహకులు స్వామి గౌడ్, దుర్గం రవీందర్, దాసరి శ్రీనివాస్ గౌడ్ పూదరి సాయి , పార్వతి సాయి, బాలు నాయక్, శ్రీకాంత్, చరణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.